


గురువారం 2 అక్టోబర్ 2025 పేజీలు : 10

## పోలింగ్ బూత్ పరిశీలన

### పోలింగ్ బూత్ పరిశీలిస్తున్న కౌటాల ఎంపీడీవో ఎంఈఓ

**కౌటాల 01 అక్టోబర్ (ప్రజా జ్యోతి) :**



కౌటాల మండలంలో హెడ్ కోటర్ లోనిపోలింగ్ బూతులను బుధ వారం కౌటాల మండల్ ఎంపీడీవో ఎంఈఓ పరిశీలించారు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణం లోజరగాలని ఈరోజు మండలంలోని ఎన్నికల డిస్టిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రం కొరకు కేటాయించబడిన కౌటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి వసతులు పరిశీలించడం జరిగింది పాఠశాల ఆవరణంలో నిలిచి ఉన్న వర్షం నీరు తొలగించాలని చౌ చ లాయాలు వాడుకునే విధంగా శుభ్రపరచాలని కార్యదర్శి సాయికృష్ణను ఆదేశించడం జరిగింది మహేందర్ రెడ్డి ఎంపీ ఓ. ఎంఈఓ హనుమంతు. మరియు ఆర్య దర్శి సాయి కృష్ణ ఉన్నారు.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 1 ప్రజా జ్యోతి:**



వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజా సంక్షేమం కొరకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే విధంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నగర్‌లో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో

పదవ రోజు శ్రీ మహిషా సుర మర్ధిని అవతారంలో శ్రీ దుర్గా దేవి



**మంచిర్యాల ,1,అక్టోబర్ (ప్రజాజ్యోతి)**

మంచిర్యాల శ్రీ సూర్యానగర్ లో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో పదవ రోజు శ్రీ మహిషా సుర మర్ధిని అవతారం గా అమ్మవారిని భక్తీ, శ్రద్దలతో ఘనంగా పూజించారు .చాలామంది యువతీ ,యువకులు అమ్మవారి దీక్షను తీసుకున్నారు .అమ్మవారికి ఇష్టమైన కుంకుమ ఎరుపు రంగు వస్త్రాలను ధరించి ప్రతి రోజు పోజలను చేస్తు తమ కోర్కెలను అమ్మ దుర్గామాత అమ్మవారికి విన వించు కుంటున్నారు .ఇక్కడ ప్రతి రోజు శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి కమిటి సభ్యులు అందుబాటులో ఉంటూ వచ్చి వెల్లె భక్తులకు మంచినీరు ,ప్రసాదాలు తదితర అన్ని సౌకార్యాలు కలిపించి ఘనంగా అమావారి పోజలను నిర్వహిస్తున్నారు . ప్రతి రోజు రక రకాల పూజలు, అన్నదాన కార్యక్రమాలు ,ఆద్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు . ఈ పూజా కార్యక్రమాన్ని కన్నుల పండుగగా బాల,బాలికలతో పురోహితులు బ్రహ్మశ్రీ పూసాల విజయ శర్మ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో కుటుంభ పరివారంగా పిల్లలతో సహా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు .

## 80528: గ్రూప్ 1, నీట్‌లో మెరిసిన మేదరి కుసుమాలు

**జన్నారం,అక్టోబర్1(ప్రజాజ్యోతి)**

జన్నారం మండలంలోని వివిధ గ్రామాల లోని మహేంద్ర కుటుంబ సభ్యులలోని ఇటీవల ప్రకటించిన గ్రూపు వన్ , నీట్ ఫలితాలలో జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు నగురు శ్రీహరి దాస్ భాగ్య లక్ష్మి గార్ల తృతీయ కుమారుడు నగురు అనిల్ డీ ఎస్ పి, మామిడిపల్లి హేమంత్ రాజ్ మరియు సులువ అభినయ నీట్ లో ఉన్నతమైన కాలేజీ లో సీట్ సంపాదించి న సందర్భంగా బుధవారం రోజున మండల కేంద్రంలోని మహేంద్ర సంఘ భవనంలో మహేంద్రులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టీఃచాలని కోరుకుంటున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం అధ్యక్షులు ఎమ్మార్ నరసింగారావు, ఉపాధ్యక్షులు చిలువేరి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి కోడి జుట్టు రాజన్న, కోశాధికారి పిల్లి మల్లయ్య, సూరనేని కొండయ్య, జన్నారం మండల యూత్ అధ్యక్షులు సంద కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలువేరి సుధీర్ కుమార్, పర్ల శంకర్, నగరు భాగ్యలక్ష్మి, నగరు అరుణ్ కుమార్, మామిడిపల్లి చక్రధర్, సులువ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన పెట్రోల్ బాంక్ ను ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు



సారంగాపూర్ అక్టోబర్ 01(ప్రజాజోతి)

చించోలి (బి) గ్రామానికి చెందిన తడక శేఖర్ యాజమాన్యంలో ఏర్పాటైన నూతన హెచ్పీ పెట్రోల్ పంప్‌ను డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకు యజమాని చంద్రశేఖర్, శ్రీహరి రావు ను పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. పంప్ యాజమాన్యానికి డీసీసీ అధ్యక్షులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి, చించోలి (బి) మాజీ ఎంపీటీసీ వెంకట రాంరెడ్డి, రాజేశ్వర్, గాజుల రవికుమార్, కురువ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ లో దుర్గా మాతను దర్శించుకున్న ఎంపీ జి.నగేష్


ఇచ్చోడ, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)



ఆదిలాబాద్ పార్లమెంట్ స భ్యులు గోడం నగేష్ ఇచ్చోడ మండల కేంద్రంలోని విద్యాన గర్ కాలనీ మహిళల దుర్గా దే విని దర్శించుకున్నారు. ఈ సం దర్భంగా మహిళా మండలి ఎం.పీ ని శాలువా తో సన్మానిం చారు. ఎంపీ తో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రా జు, చంద్రకాంత్, స్వామి, సు భాష్ పాటిల్, అంబేకర్ పాం డు, గంగాధర్, శివారెడ్డి, శిరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేలాపూర్ జగదాంబ మాత ను దర్శించుకున్న ఎమ్మెల్యే పాయ ల శంకర్

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)



మహారాష్ట్రలోని ప్రసిద్ధిగాంచిన కేలాపూర్ జగదంబ మాతను బుధవారం ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆ యనకు ఆలయ కమిటీ సభ్య లు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ప్రతి ఏడా ది దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి భారీ సంఖ్యలో ఆ దిలాబాద్ నుండి భక్తులు తర లిరావడం జరుగుతుందని ఎ మ్మెల్యే తెలిపారు. అమ్మవారి దయతో అందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.

## కొమురం భీం వర్ధంతికి రండి

కొమురం భీం వర్ధంతికి డిప్యూ టీ సీఎం, మంత్రులను ఆహ్వా నించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)

ఆదివాసి గిరిజన వీరుడు కొమ రం భీమ్ వర్ధంతి ఈ నెల 7న కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని కెరమేరి మండలం జోడే ఘాట్ గ్రామంలో నిర్వహిస్తు న్నందున వర్ధంతి కార్యక్రమా నికి హాజరు కావలసిందిగా ఖా నాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, కొమరం భీమ్ మనవడు కుంరం సోనేరావు తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ రావు, వెనుకబడిన తరగతు ల, రాష్ట్ర రవాణా మంత్రి పొ న్నం ప్రభాకర్ లను ఆహ్వానిం చారు. హైదరాబాదులోని ప్రజా భవన్ లో వారిని కలిసి ఆహ్వా నించినట్లు ఎమ్మెల్యే తెలిపా రు. ఇదే కాకుండా ఐటిడిఏ భ వన నిర్మాణంకు రూ15 కోట్లు, ఖానాపూర్ మున్సిపాల్టీకి రూ 15 కోట్లు కేటాయించినందుకు మంత్రులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఆయన వెం ట జైనూర్ మార్కెట్ కమిటీ చై ర్మన్ విశ్వనాథ్ తదితరులు ఉ న్నారు.

## ఉట్నూర్‌లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ప్రారంభించిన టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)

హిందూ ఉత్సవ సమితి ఆధ్వ ర్యంలో మంగళవారం రాత్రి ఉ ట్నూర్ మండల కేంద్రంలో సద్దు ల బతుకమ్మ వేడుకలు అత్యం త ఉత్సాహంగా, భక్తి శ్రద్ధలతో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపా ధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్ల మెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ క్క ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. అనంతరం రంగురంగుల పూలతో అలంక రించిన బతుకమ్మల వద్ద మ హిళలతో కలిసి సుగుణక్క పా టలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఈ సంద ర్భంగా సుగుణక్క మాట్లాడు తూ బతుకమ్మ పండుగ తెలం గాణ సాంప్రదాయాలు, మహి ళల ఆరాధనకు ప్రతీకగా నిలు స్తుందని తెలిపారు. మహిళల భాగస్వామ్యం ఉన్న ప్రతి పం డుగ సమాజానికి కొత్త ఉత్సా హాన్ని తీసుకువస్తుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు శ్రీ రాం నాయక్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, వివిధ కాలనీల నుం చి తరలివచ్చిన మహిళలు త దితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులకు ఆర్థిక సహాయం





లక్ష్మణ చాంద, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులకు దివంగత మాజీ డిప్యూటీ స్పీకర్ అయిండ్ల భీమ్ రెడ్డి తనయుడు అయిన చంద్రమోహన్ రెడ్డి 39 మంది గ్రూపుల బతుకమ్మ సభ్యులకు వారికి ఖర్చులకోసం ఆర్థిక సహాయంగా ఒక్కొక్కరికి 3 వేల రూపాయల చొప్పున 1 లక్ష 20వేల రూపాయలను బుధవారం రోజున గ్రూపు సభ్యులకు అందజేశారు. ఆయన మాట్లాడుతు తెలంగాణ సంస్కృతికి ప్రతీకైనా బతకమ్మ పండుగను ను ఆడపడుచులు జరుపుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. ఆర్థిక సహాయాన్ని అందజేసి నందుకు బతుకమ్మ గ్రూపుల సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఒసరాజు, సిడుగు భీమ్ రెడ్డి, చింతల్ చాంద అయిండ్ల భీమ్ రెడ్డి, గ్రామం బతుకమ్మ గ్రూపుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ నిమజ్జన వేడుకలు

బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 1 అక్టోబర్



బజార్హత్నూర్ మండలం కేంద్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 22వ తేదీన ప్రారంభమై అక్టోబర్ 2వ తేదీ గురువారం విజయదశమితో ముగుస్తుంది. మండపాల్లో ప్రతిష్టాపించిన దుర్గమ్మ విగ్రహాలను కూడా నిమజ్జనం చేసి అమ్మవారికి వీడ్కోలు పలికారు. కుటుంబంలో ఆనందం శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. ఈ దసరా నవరాత్రి పండగ భక్తి విశ్వాసం నూతన శక్తితో జీవితాన్ని గడిపే విధంగా ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తుంది . నవరాత్రి 9 రోజులపాటు భక్తులతో పూజలను అందుకున్న దుర్గాదేవిని దసరా రోజున నిమజ్జనం చేశారు. ఇది నవరాత్రి ముగింపును సూచించే ఒక ప్రత్యేక కార్యక్రమం. తొమ్మిది రోజులపాటు తొమ్మిది రూపాల్లో దుర్గాదేవిని సంప్రదాయంగా పూజించిన భక్తులు.గ్రామస్తులు దశమి తిథి రోజున విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.భక్తులు దుర్గాదేవి విగ్రహాలను పూజ ప్రారంభంలో ఏర్పాటు చేసిన కలశాన్ని ఘటస్థాపన నిమజ్జనం చేశారు. దుర్గమ్మకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ వచ్చే ఏడాది తిరిగి రావాలని ప్రార్థించారు.

# కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా









**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**

గ్రామపంచాయతీ రెండవ సా ధారణ ఎన్నికలు – 2025 సం దర్భంగా జిల్లా మీడియా సెంట ర్ ప్రారంభమయింది. గ్రామ పంచాయతీలు, ఎంపిటిసి /జ డ్పీటిసిల రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా బుధవా రం జిల్లా కలెక్టరేట్ లోని పౌర సంబంధాల అధికారి కార్యాల యంలో ప్రత్యేకంగా జిల్లా మీడి యా సెంటర్ ను ఏర్పాటు చే శారు. ఎం సీ ఎం సి ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్ లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డి పిఆర్ఓ తిరుమ ల పాల్గొన్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ, "ఎన్నికల ప్రక్రియ పారద ర్శకంగా, సమర్థవంతంగా నిర్వ హించేందుకు మీడియా కీలక పాత్ర పోషించనుందన్నారు . గ్రామపంచాయతీలు, ఎం పీ టీసీ /జడ్పీటీసీ ల రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యం లో, మీడియా లో ప్రచురితమ య్యే సమాచారం న్యాయ ప రంగా, నియమ నిబంధనలకు లోబడి ఉండాలని, ఎన్నికల స మయంలో "పెయిడ్ న్యూస్ పై ఎన్నికల సంఘం ప్రత్యేక ని ఘా వేసిందన్నారు . పెయిడ్ న్యూస్‌ను గుర్తించేందుకు జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ (ఎం సీ ఎం సి) ఏర్పాటు చేయ బడిందని తెలిపారు. ప్రచార మాధ్యమాలు తగిన నైతికత ఎన్నికల ప్రవర్తన నియమావళి (మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ) ను పాటించాలన్నారు. ఒకవేళ అ భ్యర్థులు లేదా రాజకీయ పార్టీ లు మీడియా ద్వారా చెల్లింపు ఆధారంగా ప్రచారం చేయించి నట్లుగా గుర్తిస్తే, ఆ ఖర్చు ఆ యా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు లెక్కల్లో చేర్చబడుతుందని, కఠిన చర్యలు తీసుకోవడం జ రుగుతుందన్నారు.

## దుర్గా దేవి నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు

**నిర్మల్, అక్టోబర్1(ప్రజాజ్యోతి)**



నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు గురువారం నిర్మల్ పట్టణం లో దుర్గా మాత విగ్రహాల నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. మహాలక్ష్మి దేవాలయం మైదానం లో పటిష్టమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని రాజేష్ మీన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని అన్నారు. దుర్గా దేవి భక్తులకు ఇబ్బంది కలుగకుండా విగ్రహ వాహనాలకు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ కలుగకుండా చూసుకోవాలని నిర్మల్ ఏ.ఎస్పీ కి సూచించారు

## జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూ మ్ టోల్ ఫ్రీ నం. 180042519 39 ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**

2వ సాధారణ పంచాయతీ ఎ న్నికల నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఏ ర్పాటు చేయడం జరిగిందని జి ల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్ పి టి సి, ఎం పి టి సి, సర్పంచ్, వార్డు స భ్యుల స్థానాలకు నిర్వహించ నున్న ఎన్నికల దృష్ట్యా నామినే షన్లు, పరిశీలన, ఉపసంహర ణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పో స్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికలకు సంబంధించి సమాచారం, సం దేహాలకుకంట్రోల్ రూమ్ టూల్ ఫ్రీ నం. 18004251939 కాల్ చేయవచ్చని తెలిపారు.

## స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ

**ముఖ్య నేతలతో కంది శ్రీనివా స రెడ్డి సమావేశం**

**మండలాలవారీగా ఇంచార్జీల నియామకం**



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**

స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున జడ్పీటీ సీ, ఎంపీటీసీలు గా పోటీచేసే అభ్యర్థుల విషయంలో ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి కార్యా చరణ సిద్ధం చేశారు. బుధవా రం తన క్యాంపు ఆఫీస్ లోము ఖ్య నాయకులతో సమావేశ మయ్యారు. ఎన్నికల్లో గెలిచే స త్తా ఉన్న అభ్యర్థుల ఎంపిక కో సం ఆశావహుల జాబితా సి ద్ధం చేయడానికి మండలాల వారీగా ఇంచార్జిలను నియ మించారు. ఒక్కో మండలానికి దాదాపు ఎనిమిది నుండి పది మంది సమర్థులైన నాయకు లను నియమించి పోటీ కి తగి న విధంగా ఉండే అభ్యర్థుల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. వారిచ్చిన జాబి తాను అధిష్టానం సూచనలు సలహాలతో వడపోసి అభ్యర్థు లను ఎంపిక చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ లో చేరిన రిటైర్డ్ ఎస్సీ కార్పొరేషన్ సూపరింటిండెంట్



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**

స్థానిక ఎన్నికల ముంగిట కాం గ్రెస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతోంది. పట్టణానికి చెందిన ప్రముఖులు రిటైర్డ్ ఉ ద్యోగులు ఒక్కొక్కరుగా ఆది లాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాసరెడ్డి స మక్షంలో పార్టీలో చేరుతున్నా రు. ఇటీవలే రిటైర్డ్ ఎమ్ ఈవో కోలా నర్సింహులు కాంగ్రెస్ పా ర్టీలో చేరగా తాజాగా బుధవా రం ఎస్సీ కార్పొరేషన్ రిటైర్డ్ సూపరింటిండెంట్ ఉష్కం శంక ర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కం ది శ్రీనివాస రెడ్డి ఆయనకు కం డువా కప్పి సాదరంగా పార్టీలో కి స్వాగతించారు. స్థానిక సంస్థ ల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గె లుపే లక్ష్యంగా కలిసి పనిచేస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# దుర్గా నవరాత్రి నిమజ్జన ఉ త్సవాలకు పటిష్ట బందోబస్తు






**9 సెక్టార్లు,4 క్లస్టర్లతో బందోబ స్తు ప్రక్రియ**

**బందోబస్తు సిబ్బందికి సూచన లు ఇచ్చిన జిల్లా ఎస్పీ**

**దుర్గా నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు లేవు**

**30 మంది మహిళ సిబ్బందితో బందోబస్తు, షీటీంతో పర్యవేక్ష ణ**

**ఆకతాయిల వేధింపులకు, అ నుకోని అపాయాల సమయం లో మహిళలు డయల్ 100 ద్వారా పోలీసులను సంప్ర దిం చవచ్చు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**

దసరా పండుగను ప్రశాంత వా తావరణంలో ఘనంగా జరుపుకోవాలని, అందరూ కలిసి మె లిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ సూచించారు. బుదవారం మధ్యాహ్నం స్థానిక ఆదిలాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమంలో పాల్గొని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొదట గా జిల్లా ప్రజలందరికీ పోలీసు సిబ్బందికి రేపటి దసరా శుభా కాంక్షలు తెలియజేస్తూ, దసరా ఉత్సవాలను ప్రశాంత వాతా వరణంలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా భక్తి శ్రద్ధల తో నిర్వహించుకోవాలని సూ చించారు. బుదవారం నిర్వ హించే దుర్గా నవరాత్రి నిమర్జన ఉత్సవాలలో పటిష్టమైన పోలీ సు బందోబస్తును ఏర్పాటు చే యడం జరిగిందని, ఆదిలాబా ద్ వన్ టౌన్, టూ టౌన్, మావ ల పోలీస్ స్టేషన్ పరిధిలో దా దాపు 80 దుర్గా దేవి నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నట్లు, తెలిపారు. 200 మంది సిబ్బం దితో జిల్లా పోలీస్ యంత్రాంగం 9 సెక్టార్లు, నాలుగు క్లస్టర్ లుగా విభజించి సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో పటిష్టమైన బం దోబస్తు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళ లకు సంబంధించిన ఉత్సవా లలో 30 మంది మహిళా పోలీ సు సిబ్బందిచే, పటిష్టమైన షీ టీం బృందం చే బందోబస్తు ఏ ర్పాటు చేయడం జరిగింది. మ హిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చును అని సూచిం చారు. ముఖ్యంగా నవరాత్రి ని మర్జనం ఉత్సవాలలో డీజే ల కు అనుమతులు లేవని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రె డ్డి, పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు బి.సునీల్ కుమార్, కె నాగరాజు, కె ఫణిదర్, ప్రేమ్ కు మార్, ప్రణయ్, కర్ర స్వామి, అంజమ్మ, పద్మ ఎస్ ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# కిషోర్ బాలికలు స్వయం సహాయక సంఘాలలో చేరితేమంచి భవిష్యత్తు

**సాలెవాడ క్లస్టర్ సిసి పుర్కల క్ష్మణ్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**



14 నుంచి 18 సంవత్సరాలు పైబడిన కిషోర్ బాలి కలు స్వ యం సహాయక సంఘాలలో చేరితే రాబోయే రోజుల్లో వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని సాలెవాడా క్లస్టర్ సిసి పుర్క ల క్ష్మణ్ అన్నారు. ఆదిలాబాద్ జి ల్లా ఉట్నూరు మండలంలోని సాలెవాడా గ్రామానికి చెందిన కిషోర్ బాలికలతో బుధవారం మహిళా శక్తి మండల సమా ఖ్య షాంపూర్ కార్యాలయంలో కిషోర్ బాలికలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా సిసి పురుక లక్ష్మణ్ మాట్లా డుతూ స్వయం సహాయక సం ఘాలలో చేరితే బ్యాంకులో పొ దుపులు బ్యాంకు రుణాలు బ్యాంకు లావాదేవీలు ఎలా చే యాలి, ఏటీఎం పేటీఎం కార్డు ఏ విధంగా విని పించాలి, ఉన్న చోట మన మొబైల్ ఏటీఎం ద్వారా ఏవిధంగా లావాదేవీలు చేయవచ్చు అనే అంశాల పైన వివరించారు. సంఘాలలో చేర డం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పై అవగాహన కలు గుతుందని అన్నారు. రాబోయే రోజులలో సమాజంలో మనం ఎలా ఉండాలి, ఎలా బతకాలి, ఎవరి చేతిలో మనం వేరే విధం గా మోస పోతున్నాం, ఆ మోస పోకుండా ముందు జాగ్రత్తగా ఎలా ఉండాలి, సమాజంలో చ ట్టాల పైన అవగాహన కలుగు తుందని అన్నారు. చట్టాలపై అవగాహన కలిగినప్పుడు మీ రు మీకు మీరు రక్షణ కల్పించి న వాళ్లే అవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి విద్యను అభ్యసించి ప్రతి విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామంలో నిరక్ష రా శులయినటువంటి మహిళల కు కూడా మంచి చెడులపై అ వగాహన కల్పించాలని కిషోర్ బాలికని కోరారు. ఈ సందర్భం గా ఆయన షాంపూర్ టి జి బి బ్యాంకులో రెండు కిషోర్ బాలి కలకు సంబంధించిన అకౌంట్ ఓ పెన్ చేసి వారికి అందించ డం జరిగింది. సమావేశంలో రెండు సంఘాల కిషోర్ బాలిక లు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఇళ్ళందుల రాకేష్


**శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 1 ( ప్రజాజ్యోతి )**



నిర్మల్ జిల్లాకు ఇటీవల గ్రూప్-1 నియామకాలలో భాగంగా డిప్యూటీ కలెక్టర్‌గా నియమించబడిన ఇళ్ళందుల రాకేష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా రాకేష్ అదనపు కలెక్టర్‌కు పూలమొక్కను అందజేయగా, అదనపు కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన రాకేష్ ప్రజా సేవలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## కంది శ్రీనివాస రెడ్డికి గంగపుత్ర సంఘం కృతజ్ఞతలు




**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**

గంగ పుత్ర సంక్షేమ సంఘం షె డ్డు నిర్మాణం కోసం ఎస్డీఎఫ్ ని ధుల నుండి 5లక్షలు రూపా యలు కేటాయించిన అదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డికి సం ఘం జిల్లా అధ్యక్షులు ఎల్లుల భోజన్న ధన్యవాదాలు తెలిపా రు. నిధులు విడుదల కావడం తో జిల్లా గంగపుత్ర సంఘం ఆ ఫీసులో షెడ్డు పనుల కోసం భూమి పూజ జరిపినట్టు తెలి పారు. మున్ముందు కూడాగంగ పుత్రుల సంక్షేమం అభివృద్ధి కో సం పాడుపడతానన్న కంది శ్రీ నివాస రెడ్డికి తాము రుణపడి ఉంటామని అన్నారు. ఆయన కు కూడా ఎల్లవేళలా తమ మ ద్దతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యద ర్శి మేకల అశోక్, డైరెక్టర్లు , కు లస్తులు తదితరులు పాల్గొన్నా రు.

## నేడు మాంసం విక్రయించొద్దు : కమిషనర్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):**



అక్టోబర్ 2న గాంధీ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని మాంసం విక్రయ షాపులు చికెన్, మటన్, చేపల యజమానులు మాంసం విక్రయించారాదని హోటల్ యజమానులు షాపులు మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ జి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించిన తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం జరిమానా విధించడంతో పాటు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సెర్ప్ సీసీలు, వివో ఏలు లక్ష్య సాధన కోసం పనిచేయాలి

## డిఆర్ డిఏ పీడి జాదవ్ గోవిం దరావు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**

మారుమూల గ్రామమైన నా ర్నూరు మండల సరస్వతి మం డల సమాఖ్య సేర్ఫ్ అమలు చే స్తున్న పథకాల లక్ష్యం కోసం సీ సీలు, వివో ఏలు, ఇష్టపడే కష్ట పడి పని చేయాలని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని సరస్వతి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం సీసీలు, ఏపీఎం, బాంబు క్రాఫ్ట్ తయారీ పై శిక్షణ పొందిన మ హిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఏపీడీ గోవిందరావు మాట్లా డుతూ ఈ ఏడాది ఆరు నెల లు పూర్తి అవుతుందని, ఇంకా కేవలం ఆరు నెలలు మాత్రమే ఉందని, ఈ ఆరు నెలలలో నా ర్నూర్ మండలానికి కేటాయిం చిన సెర్ప్ అమలు చేస్తున్న ప థకాలను పేదల మహిళల దరి కి చేర్చి మీ లక్ష్యాన్ని ఫిసికల్ ఫైనాన్షియల్ గా నెరవేర్చుకోవా లని అన్నారు. ఫామ్, నాన్ ఫామ్, బ్యాంక్ లింక్ టార్గెట్ అ చీవ్మెంట్ ఎస్ వి ఈ పి జనరల్ ఈ గ్రేట్ సిఐఎఫ్ వసూలు కొత్త సంఘాలు ఏర్పాటు తస్లో అర్హ త ఉన్న విద్యార్థిని విద్యార్థులు గుర్తించి కళాశాలలో, పాఠశా లలో చేర్పించి ఇందిరమ్మ ఇం డ్ల లబ్ధిదారులకు



అర్హత ఉన్న ప్రతి ఒక్క మహిళకు లబ్ధిదా రులను బ్యాంకు బ్యాంకు నుం చి రుణాలు ఇప్పించాలని అ న్నారు. నిరుపేద మహిళల కో సం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సబ్సిడీ పథ కాలు అందించవలసిన బాధ్య త సీసీలు వివో లపై పై ఉందని అన్నారు సంఘంలో ఉన్న ప్రతి సభ్యులకు పీ ఎం జె జె బి వై పీఎం ఎస్బిఐ రుణ బీమా ప్ర మాద బీమా పథకాలపై అవ గాహన కల్పించాలని అన్నా రు. ఈ సమావేశంలో వివోఏ లు, బాంబుక్రాఫ్ట్ పై శిక్షణ తీసు కున్న మహిళా సంఘ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల దినోత్సవం సందర్భంగా అన్నదానం

**జన్నారం,అక్టోబర్1(ప్రజాజ్యోతి)**

బుధవారం నాడు వృద్ధుల ప్రపంచ దినోత్సవం సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని తుడుము చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్ధుల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు, వారికి సానుభూతి చూపుతూ సమాజంలో ప్రతి ఒక్కరు ఆదర్శంగా నిలవాలని ట్రస్ట్ సభ్యులు సందేశమిచ్చారు. ఈ సందర్భంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ తుడుము రాజలింగు మాట్లాడుతూ, “సమాజంలో వృద్ధులు అనుభవజ్ఞులు, వారి సలహాలు, ఆశీస్సులు ప్రతి తరానికి దిశానిర్దేశం చేస్తాయి. వారిని గౌరవించడం మనందరి కర్తవ్యం” అని అన్నారు. ఆయనతో పాటు వైస్ చైర్మన్ తుడుము జ్యోతి వృద్ధులను ఆదరిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. అలాగే సెక్రటరీ రిక్కాజి వనజ, జాయింట్ సెక్రటరీలు రిక్కాజి రాజేష్, జాడి గంగాధర్, సలహాదారులు జాడి వెంకట్, నీలం రాజన్న, తుడుము రాజలింగు (జేసీబీ) తదితరులు పాల్గొని అన్నదాన సేవలో భాగమయ్యారు. వృద్ధులు ఈ సత్కారం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ట్రస్ట్ సభ్యులకు



కృతజ్ఞతలు తెలిపారు. పాల్గొన్న ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో మానవీయ విలువలు నిలబెట్టడానికి, వృద్ధులకు అవసరమైన గౌరవం అందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని గుర్తు చేశారు. జన్నారం మండలంలో ఈ కార్యక్రమం విశేషంగా నిలిచి స్థానికుల ప్రశంసలు అందుకుంది.

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు ఫుడ్ పాకెట్స్ పంపిణీ

**మంచిర్యాల ,1,అక్టోబర్ (ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ , బస్టాండ్ ఏరియాలలో 35 వ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు ఫుడ్ పాకెట్స్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, అధ్యక్షుడు, సీనియర్ సిటిజెన్ గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, పుట్టినవాళ్లెవరైన కాల క్రమంలో వృద్ధులుగా మారక తప్పదని, ఈ సత్యాన్ని నేటి యువతరం గ్రహించకుండా వృద్ధులను హింసించడం , వేధింపులకు గురి చేయడం, వారి కష్టార్జితాన్ని స్వాధీనం చేసుకుని (వాళ్లను) వృద్ధులను రోడ్లపైన వదిలేయడం వంటి దుర్మార్గపు పరిస్తుతులు సమాజంలో నేడు అధికమయ్యాయన్నారు .వృద్ధుల సంరక్షణను నిర్లక్ష్యం చేయడం చట్టరీత్య నేరమని , వృద్ధులను పట్టించుకోకపోతే వారి ఆస్తులు పొందే అర్హత , అనుభవించే హక్కు వారసులకు లేదని సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని వృద్ధులను చిన్న పిల్లల వలె జాగ్రతగా చూసుకోవాలని వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు .



## దుర్గామాత మండపాలను దర్శించుకున్న బోరంచు శ్రీకాంత్



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 1, (ప్రజా జ్యోతి)**



దేవీ నవరాత్రుల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ప్రతిష్టించిన దు ర్గామాత మండపాలతో పాటు మావల, వాఘాపూర్, బట్టి సా వర్గం, దుబ్బగూడ లో ప్రతిష్టిం చిన దేవీ మండపాలను తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాం త్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా పలు మండపల్లో నిర్వహిం చిన అన్నదాన కార్యక్రమాల్లో పాలుపంచుకుని, అమ్మవారి సేవలో తరించారు. ఆ అమ్మ వారి కృపా కటాక్షలతో ప్రజ లంతా సుఖ సంతోషాలతో ఉం డి, ప్రజలంతా ఆనందమైన జీ వనాన్ని గడపాలని కోరుకున్న ట్టు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## మంచిర్యాల మయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో వాలంటరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు




**మంచిర్యాల ,1,అక్టోబర్ (ప్రజాజ్యోతి)**

మంచిర్యాల లోని గోదావరి రోడ్డులో గల మయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో వాలంటరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు ను భుధవారం నిర్వహించారు .వాలంటరీ బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ సి డాక్టర్ అప్పల ప్రసాద్ .డి సందర్శించారు . ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ సిబ్బంది 13 మంది వాలంటరీగా స్వచ్ఛందంగా బ్లడ్ డొనేషన్ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో డి ఈ ఎస్ డి ఈ ప్రకాష్ కూడా పాల్గొన్నారు. స్వచ్ఛంద రక్తదానంతో అత్యవసర కేసులకు రక్తదానం ఎంతో ముఖ్యమైనది అందువలన బిఎస్ఎన్ఎల్ సిబ్బందికి అభినందనలని వక్తలు అన్నారు . ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ భాస్కర్ రెడ్డి , జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ లు పాల్గొన్నారు అదేవిధంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మయోవృద్ధుల డే కేర్ సెంటర్ లో అవగాహన కార్యక్రమాలను కూడా చేపట్టారు .

## పదవి విరమణ జమ్మెదార్ కు సన్మానం




**నస్పూర్, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి**

శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ ఎన్ పి సి కార్యాలయం ప్రాంగణంలో బుధవారం పదవి విరమణ పొందిన జమ్మె దార్ వాసాల కనకయ్య శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, పర్మినెంట్, ప్రైవేటు సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి అన్నారు. వృత్తి వృత్తిరీత్య కనుకయ్య క్రమశిక్షణతో విధులు నిర్వర్తించే వారు అని, సెక్యూరిటీ విభాగానికి ఆయన సేవలు మరువలేనని కొనియాడారు ఆయనను ఆదర్శంగా తీసుకొని సెక్యూరిటీ ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్స్పెక్టర్, చిర్ర రాజయ్య, జమేదార్లు పర్మినెంట్, ప్రైవేట్ సిబ్బంది పాల్గొన్నారు

## కౌటాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు

**కౌటాల 01 అక్టోబర్ (ప్రజా జ్యోతి)**



కౌటాల మండల్ హెడ్ కోటర్ లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు చాలా రకాల పూలతో బతుకమ్మను అలంకరించారు ఒకే చోట పేర్చి ఒక్క చోట చేర్చి బాజా భజంత్రీల నడుమ స్ స్రుత్యాలుచేశారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం ప టే బతుకమ్మ పండగ స్త్రీలకు ప్రత్యేకమైన పండ గ అని యువత.నారు. మోహన్ దాస్. తులసి రామ్ సహకారులుగా ఉం డి. ఈ కార్యక్రమానికి సహకరించారు.

## తులసి వన మహొత్సవం..



**బెజ్జూర్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆవరణలో బుధవారం తులసి మొక్కల వన మహొత్సవ కార్యక్రమం నిర్వహించారు. తులసి మొక్క యొక్క గొప్పతనం హిందూ ధర్మంలో ప్రత్యేకమైనది. వందతులసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రామ్మోహన్. ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగడపల్లి. మహేష్. రాచకొండ శ్రీ వర్ధన్. జగ్గాగౌడ్. శంకర్. బాస్కర్. పెంటయ్య. కిరణ్. శ్రీరామ మెహన్ చారి. ఎలేశ్వరం సాయిచారి. బోగ సంతోష్. తదితరులు మహిళా భక్తులు పాల్గొన్నారు

# మారుతున్న మంచిర్యాల రైల్వే స్టేషన్ రూపు రేఖలు

## " అమృత్ భారత్ స్టేషన్" పేరిట కొనసాగుతున్న అభివృద్ధి పనులు

**మంచిర్యాల ,1,అక్టోబర్ (ప్రజాజ్యోతి)**

ఉత్తర దక్షిణ భారతాన్ని కలిపే కీలకమైన రైల్వే మార్గంలో ఉన్న మంచిర్యాల రైల్వే స్టేషన్ లో " అమృత్ భారత్ స్టేషన్" ల పేరిట చేపట్టిన అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయి. దీంతో మంచిర్యాల రైల్వే స్టేషన్ రూపు రేఖలు మారుతున్నాయి . కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను ఆధునికరణ చేసేందుకు " అమృత్ భారత్ స్టేషన్" దేశంలో ప్రత్యేక పథకం ను చేపట్టి దేశవ్యాప్తంగా 500 పైగా రైల్వే స్టేషన్ లలో ఈ పథకానికి స్వీకారం చుట్టగా మంచిర్యాల రైల్వే స్టేషన్ కు కూడా ఈ అవకాశం దక్కింది. రాష్ట్రంలో ఉన్న పదిహేను రైల్వేస్టేషన్లో ఏ గ్రేడ్ లో ఉన్న మంచిర్యాల లో ఈ ఏడాది ఫిబ్రవరి 24న ప్రధాని 26.49 కోట్లతో పలు అభివృద్ధి పనులకు నాంది పలికి, ఈ పథకంలో భాగంగా ఎన్నికైన రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులకు వర్చువల్ గా ప్రారంభించారు.దాంతో అప్పటి నుంచి ఇక్కడ పనులు సాగుతున్నాయి. కాగా ఈ పథకానికి ఎంపిక కావడంతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం, ప్రయాణ సౌకర్యాలు పెరగ నుండటం తో ప్రయాణీకులు, ఇక్కడి ప్రజలు ఆనందాన్ని, సంతోశాన్ని వ్యక్తం చేస్తున్నారు. అమృత పథకానికి ఎంపికైన మంచిర్యాల స్టేషన్ పనులపై ఈ ప్రాంత వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు ఎందుకంటే ఆధునిక సదుపాయాలు అందుబాటులకు వస్తాయి కనుక. మంచిర్యాల రైల్వే స్టేషన్ ఏ గ్రేడ్ రైల్వే స్టేషన్ కావడం తో నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు రెండు వైపులా ఉన్న ప్రాంతాలైన డిల్లి,నాగపూర్, ఒక వైపు, మరో వైపు హైదరాబాద్ విజయవాడ, వరంగల్, తదిర ప్రాంతాలకు రాక పోకలు సాగిస్తుంటారు. జిల్లాలో ఉన్న రైల్వే స్టేషన్ లలో మంచిర్యాల రైల్వే స్టేషన్ పెద్దది. ఈ ప్రాంతం లో సింగరేణి, సిమెంటు పరిశ్రమల ఉండటం తో బొగ్గు , సిమెంట్ ఇక్కడి నుంచి గూడ్స్ రైళ్ల లో ఇతర ప్రాంతాలకు సరుకు రవాణా నిరంతరం కొనసాగుతున్నది . సరుకు రవాణా కారణంగా దక్షిణ మద్య రైల్వేకు మంచిర్యాల రైల్వే స్టేషన్ ద్వారా ప్రతి ఏడాది కోట్లాది రూపాయల ఆదాయం కూడా వస్తున్నది. అభివృద్ధి పనులు



పూర్తీ అయితే ఆటోమేటిక్ టికెట్ సౌకర్యంతో పాటు ప్రయాణికులకు విశ్రాంతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి, అయితే ఈ ప్రాంత పట్టణ ప్రాంతాలను అనుసంధానం చేసినట్లయితే , ప్రాధాన్యత కల్పిస్తే ప్రయాణీకుల సంఖ్య పెరుగుతుంది, ఆదాయం కోడా మరింత పెరిగే అవకాశం ఉన్నది. రైల్వే ఉన్నతాదికారులు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో " అమృత్ భారత్ స్టేషన్" పేరున జరుగుతున్నఅభివృద్ధి పనులను పరిశీలించి కాంట్రాక్టర్ లకు పలు సూచనలు తెలియజేసి త్వరగా పనులను పూర్తిచేయాలని ఆదేశిస్తున్నారు . కాగా ఈ రైల్వే స్టేషన్ నిర్మిస్తున్న కొన్ని పనులు ఇంతవరకు పూర్తి కాలేదు. వాటిని సత్వరంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరము ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.కాగా గత నెల ఈ మంచిర్యాల రైల్వే స్టేషన్లో లో వందే భారత్ రాలు హల్టింగ్ కూడా ప్రారంభం అయింది . కేంద్ర మంత్రి బండి సంజయ్, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ , రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి, రైల్వే అధికారులు పాల్గొన్న ఈ సభలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి కోసం 3.5 కోట్లు కేటాయించామని త్వరలో పనులు ప్రారంభిస్తామని, అదనంగా స్టేషన్ అభివృద్ధికి అమృత్ భారత్ పథకం కింద 26 కోట్లు కేటాయించినట్లు , కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు .అలాగే మంచిర్యాలను మినీ ఎయిర్పోర్టులా తీర్చిదిద్దు తామని, రాబోయే దశాబ్దంలో






తెలంగాణ రైల్వే అభివృద్ధి కోసం కేంద్రం సుమారు 80 వేల కోట్లను వెచ్చించబోతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపార , మోదీ పాలనలో రైల్వే రంగం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, గత 10 ఏళ్లలో రాష్ట్ర రైల్వే ప్రాజెక్టుల కోసం ఇప్పటికే 42 వేల కోట్లకు పైగా కేటాయించామని, భారతీయ రైల్వే చరిత్రలో వందే భారత్ విప్లవాత్మక మార్పులు తెచ్చిందని, వీటి ద్వారా ఇప్పటివరకు 3 కోట్ల మంది ప్రయాణీకులు ప్రయోజనం పొందారని అన్నారు . , కేంద్ర మంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చినట్లుగా

కోసం 3.5 కోట్ల తో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తీ అయితే రైల్వయ స్టేషన్ అవతలి వైపు ఉన్నా హమాలివాడ , ఇతర ప్రాంతాల ప్రజలకు అలాగే ఇవతలి వైపు స్టేషన్ నుంచి అవతలి వైపు రాకపోకలు సాగించే ప్రజలకు కష్టాలు తీరతాయి . మొత్తానికి మంచిర్యాల రైల్ వే స్టేషన్ రూపు రేఖలు మాత్రం మారిపోనున్నాయి .దాంతో పాటు సౌకర్యాలు మెరుగు పడ నున్నాయి .

# రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

**14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలి**

**కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి**

**ఏరియా జీఎంలకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్**

**మంచిర్యాల ,1 అక్టోబరు,(ప్రజా జ్యోతి ):**

సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలన్నారు. బుధవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాలను, 93 శాతం రవాణా లక్ష్యాలను మాత్రమే సాధించామని, మిగిలిన ఆరు నెలల్లో ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల వల్ల కలిగిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి వీలుగా ఇకపై ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. అలాగే గత రెండు నెలల కాలంలో సింగరేణి సంస్థ మనుగడకు, ఉజ్వల భవిష్యత్ కు దోహదపడే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, ముఖ్యంగా కీలక ఖనిజాల అన్వేషణ రంగంలోనూ కంపెనీ అడుగు పెట్టిందని , బొగ్గు బ్లాక్ల, ఇతర ఖనిజాల వేలంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందన్నారు . సింగరేణి అంతర్జాతీయ కార్యాలయం నిర్మాణం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి బహుముఖ విస్తరణకు వెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరికీ కంపెనీ ఆర్థిక స్థితిగతులు,



విస్తరణ ప్రణాళికలపై పూర్తి అవగాహన ఉండాలని, ప్రతీ ఒక్క ఉద్యోగిలోనూ పని సంస్కృతిని మరింత మెరుగుపరిచేందుకు ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని, కంపెనీ మనుగడ కోసం ప్రతీ ఉద్యోగి ప్రతీ షిఫ్ట్ లో 8 గంటలు పనిచేయాలని, సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మానవ వనరుల సమర్థ వినియోగం అత్యవసరమన్నారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచినప్పుడే బొగ్గు రంగంలో మన మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై ఏరియాల వారీగానూ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, హైదరాబాద్ నుంచి ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ , అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు హాజరయ్యారు.

# జై భీమ్ యూత్ అద్వ ర్యంలోలక్షింపూర్ గ్రామం ఎస్సీ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**మహిళలు యువతులు చిన్నారులు బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ చూపరులను ఆకట్టుకున్నారు**

**సిర్పూర్(టి) అక్టోబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని లక్ష్యం పూర్ గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్న మహిళలు,యువతులు, చిన్నారులు,జై భీమ్ యూత్ తాళ్లపల్లి రుశ్వే శ్వర్, డోంగ్రి సన్నీ, డోంగ్రి సందీప్, తాళ్లపల్లి ప్రజిత్, తాళ్లపల్లి ప్రశాంత్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మలోమహిళలు,యువతులు, చిన్నా రులు నూతన వస్త్రా లు ధరించి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మను పాత సాంప్రదాయ పద్ధతి ప్రకా రం అత్యంత భక్తిశ్రద్ధలతో జై భీమ్ యూత్ యువకు లతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ,ఆడుతూ అందరిని ఉత్తేజ పరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ! ఈ బతకమ్మ పండగను పూలను దైవంగా భావించి పూజించే గొప్ప పండగ అని పూలతో భగవంతుని పూజిస్తామని అన్నారు. గత తొమ్మిది రోజులు క్రితం ప్రారంభమైన ఈబతుకమ్మ ను ఎంగిలిపూల బతుకమ్మ తో ప్రారంభమై తొమ్మిది రోజులు సాంప్రదాయంతో నవరాత్రులు బతుకమ్మ నృత్యాలతో తల్లులు ఆడబిడ్డలు,యువతులు చిన్నారులు పూజిస్తూ నేటి సద్దుల బతుకమ్మతో వేడుకలతో ఉదయం 10 గంటల ప్రాంతంలో స్థానిక వాగులో నిమజ్జనం చేశా రు. ఈ కార్యక్రమంలో లచ్చింపూర్ గ్రామస్తులు వృద్ధులు,మహిళలు, యువతులు,చిన్నారులు, యువకులు పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు

**సిర్పూర్(టి) అక్టోబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**




కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని బెస్తవాడ,కాపు వాడ, పెరిక వాడ, వివిధ వార్డులతో పాటు లక్ష్యం పూర్ మరియు 16 గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలలో,అంగరం గ వైభవంగా సద్దుల బతు కమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధ మహిళలు,వయోజ నులు,యువతులు,చిన్నా రులు నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మను పాత సాంప్రదాయ పద్ధతి ప్రకా రం అత్యంత భక్తిశ్రద్ధలతో అందరినీ ఉత్తేజపరుస్తూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో పాటలు పాడి నృత్యాలు చేశారు. గత వారం రోజులుగా ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ పండుగ ను పురస్కరించు కొని బతుకమ్మను రకరకా ల పువ్వులతో గుణక పువ్వు,తంగర పువ్వు, బంతిపూలు, చామంతి పూలు, తీరొక్క పూలతో అందంగా అలంకరించి గునుక పువ్వును రకరకాల రంగులతో బతుకమ్మను అలంకరించి గుమ్మడి ఆకులు పరిచి అనేక రకాల పూలతో, పసుపుతో అందంగా గౌరమ్మను తయారుచేసి ప్రత్యేక్యా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మను తీసుకొని ప్రతి ఆడపడు చులు పాటలతో బతుకమ్మ ఆడుతూ పాడుతూ ఆనంద ఉత్సవాలతో గడిపారు.తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ తొమ్మి ది రోజు సద్దుల బతుకమ్మ తో ఆఖరి రోజు రాత్రి 8 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు బతు కమ్మ ముందు నృత్యాలు చేస్తూ ఉత్సాహంకా ఆసక్తిగా ఆడపడుచులు,చిన్న పెద్ద తారతమ్యాలు లేకుం డా ఆడుతూ పాడుతూ బతుకమ్మ పాటలతో నృత్యా.లుచేశారు.అనంతర గ్రామాలలోని వాగులలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.అనంతరం తెచ్చు కున్న సద్దుల బతుకమ్మ ప్రసాదాలను ప్రతి ఆడప డుచులు ఒకరికొకరు నైవేద్యం సమర్పించుకోని వాను బొట్లు తీసుకొని ఆనందంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

# జాతీయ పార్టీ అంబే ద్కర్ రైట్ పార్టీ అఫ్ ఇండియా తరుపున

**సిర్పూర్(టి) నుండి జడ్పిటిసి గా ఎన్నికల పోటీల్లో యువ న్యాయ వాది కే. కిషోర్**



**సిర్పూర్(టి) అక్టోబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో యువ న్యాయవాది కే. కిషోర్ తన గృహం నుండి ఒక ప్రకట నలు మాట్లాడుతూ!

స్థానికసంస్థల ఎన్నికల్లో సిర్పూర్(టి) నుండి ఎన్ని కల భారీలో జడ్పీటీసీగా పోటీలో ఉంటానని అన్నా రు. స్థానిక పేద వర్గ ప్రజల సమస్యలపరిస్కారం కొరకు తోడ్పాడుతానని, నియోజకవర్గం లోని సమస్యలు క్షేత్ర స్థాయిలో తెలుసుఅని, సిర్పూర్(టి) ప్రజలు అవకాశం ఇస్తే స్థా నిక సమస్యల పరిస్కారం కొరకు ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. 20 18లో సిర్పూర్(టి)నియో జకవర్గం శాసన సభ్యుల ఎన్నికల్లో అంబేద్కర్ రైట్ పార్టీ అఫ్ ఇండియా తరు పున పోటీ చేసానని తెలి పారు. సిర్పూర్(టి) నియో జకవర్గంతో నియోజకవర్గ స్థానిక హెడ్ సిర్పూర్ (టి) మండల ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గా ల మారుమూల ప్రాంతాల సమస్యలు అభివృద్ధి చెందకుండా రోడ్లు,విద్య, వైద్యం, పోడు భూముల సమస్యలు ఉన్నాయని, ప్రజా ప్రతినిధులకు,నాయ కులకు,ప్రజలు సమస్యలు చెప్పిన పట్టించుకోవడం లేదని సమస్యలవల్ల సత మతమౌతున్నారని అన్నా రు. సమస్యలు పరిష్కరిం చడంలో పాలకులు విఫ లం మైయ్యారని ఏద్దెవా చేశారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పట్ల అభివృద్ధికోసం తన వంతు పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మోసపూరిత పా ర్టీల నాయకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారికి అంబేద్కర్ ఇచ్చిన ఆయుధం ఓటు హక్కు,ఆ ఓటు వజ్రయుధంతో తగి న బుద్ది చెప్పాలని అన్నా రు. ప్రజలు స్థానికంగా ఉండే విద్యావంతులకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటు లో ఉంటూ ప్రజల మనిషిగా సేవా చేస్తానని అన్నారు. జాతీయ స్థాయి పార్టీ తరుపున సిర్పూర్(టి) జడ్పీటీసీ గా పోటీ చేస్తానని తెలిపారు..

# దసరా" నవరాత్రి ఉత్సవాల ప్రత్యేకత!





**మంచిర్యాలరూరల్ అక్టోబర్01(ప్రజాజ్యోతి)**

దసరా పండుగ చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుంది. అందుకే విజయదశమి అని కూడా అంటారు,ఇది నవరాత్రులలో భాగంగా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి విజయదశమి వరకు తొమ్మిది రోజులు జరుపుకుంటారు. ఈ పండుగలో శక్తి ఆరాధన, రావణ దహనం, మరియు నవరాత్రి ఉత్సవాలు ముఖ్యమైనవి.

**దసరా ప్రాముఖ్యత మరియు విశేషాలు:**

చెడుపై మంచి విజయం: దసరా ప్రధానంగా రావణుడుపై శ్రీరాముడి విజయాన్ని,అలాగే మహిషాసురుడుపై దుర్గాదేవి విజయాన్ని తెలుపుతుంది. ఇది చెడుపై మంచి సాధించే అంతిమ విజయాన్ని గుర్తుచేస్తుంది.

నవరాత్రి ఉత్సవాలు: అశ్వయుజ మాసంలో తొమ్మిది రోజుల పాటు దేవి నవరాత్రులు నిర్వహిస్తారు. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవి వివిధ రూపాలలో దర్శనమిస్తుంది.

శక్తి ఆరాధన:దసరా అనేది ముఖ్యంగా అమ్మవారిని పూజించి శక్తిని ఆరాధించే పండుగ.

విజయదశమి: నవరాత్రులు ముగిసిన తర్వాత పదవ రోజును విజయదశమి అంటారు. ఆ రోజున రాముడు రావణుడిని సంహరించినట్టుగా, రాక్షసుల దిష్టిబొమ్మలు దహనం చేసి, దుర్మార్గాన్ని నాశనం చేస్తారు.

ఆధ్యాత్మిక ప్రాముఖ్యత: దసరా ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించే పండుగ. దేవీ నవరాత్రులు అమ్మవారిని పూజించడం వల్ల పది జన్మల పాపాలు తొలగిపోతాయని నమ్మకం.

విశేషాలు: దసరా తర్వాత వచ్చే దీపావళి పండుగకు సన్నాహాలు కూడా ప్రారంభమవుతాయి. కొన్ని ప్రాంతాలలో నవరాత్రి సమయంలో నాటిన బార్లీ మొలకలను విజయదశమి రోజున అదృష్టానికి సంకేతంగా భావిస్తారు.

జమ్మిచెట్టును దసరా రోజున పూజించడం ద్వారా విజయం సిద్ధిస్తుందని విశ్వసిస్తారు, ఎందుకంటే పాండవులు తమ ఆయుధాలను ఈ చెట్టులో దాచి విజయదశమి రోజున తిరిగి తీసుకున్నారు. అదేవిధంగా,పాలపిట్టను దసరా నాడు చూడటం శుభప్రదంగా భావిస్తారు, ఎందుకంటే శ్రీరాముడు రావణునిపై యుద్ధానికి వెళ్లినప్పుడు పాలపిట్ట కనిపించింది,ఇది విజయానికి సూచిక. ఈ రెండు సంప్రదాయాలు విజయదశమి పండుగకు సంబంధించినవి.

జమ్మిచెట్టు ప్రత్యేకత

మహాభారతంలో ప్రస్తావన: మహాభారతంలోని పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్లే ముందు తమ ఆయుధాలను జమ్మిచెట్టులో దాచి ఉంచారు.

విజయం యొక్క చిహ్నం: అజ్ఞాతవాసం ముగిసిన తర్వాత,పాండవులు జమ్మి చెట్టు నుండి ఆయుధాలను తీసుకుని, శత్రువులను జయించి విజయం సాధించారు.

విజయదశమి ప్రాముఖ్యత: ఈ సంఘటన కారణంగా, దసరా రోజున జమ్మి చెట్టును పూజించడం విజయదశమి సందర్భంగా ఒక ఆచారంగా మారింది.

పాలపిట్ట ప్రత్యేకత

రామాయణంలో ప్రస్తావన: త్రేతా యుగంలో, శ్రీరాముడు రావణునిపై యుద్ధానికి వెళ్లినప్పుడు పాలపిట్ట కనిపించిందని నమ్ముతారు.

శుభశకునం: శ్రీరాముడు విజయం సాధించిన తర్వాత పాలపిట్టను చూడటం శుభసూచకంగా భావించడం ప్రారంభమైంది.

తెలంగాణ రాష్ట్ర పక్షి: పాలపిట్ట (ఇండియన్ రోలర్)గా తెలంగాణ రాష్ట్ర పక్షిగా కూడా గుర్తించారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ దండేవిట్టర్ సమక్షంలోభారీచేరికలు

**దహిగం మండల కొత్మీర్ గ్రామానికి చెందిన రామ్ టైంకి వనిత బాబురావు**

**సిర్పూర్(టి)కు చెందిన మాజీ సర్పంచ్ గురుదాస్ ఒడ్డెటినానయ్య,కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు**



**సిర్పూర్(టి): అక్టోబర్ 1 ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని దహిగం మండల కొత్మీర్ గ్రామానికి చెందిన రామ్ టెంకి వనిత బాబురావు,హైమద్ హుస్సేన్, రిటైర్డ్ విఆర్ఓ రామ్టెంకి నారాయణ, రిటైర్డ్ ఏఎస్ఐ రామ్టెంకి కాశీనాథ్,రిటైర్డ్ సిఐఎస్ ఎఫ్,ఏఎస్ఐ అల్లి బాబాజీ మాజీ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ కుర్ర నాగేష్, లతో పాటు వివిధ గ్రామాల నుం డి సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని బిజెపి పార్టీ నాయకులు ఒడ్డిటి నాన య్య, లక్ష్మంపూర్ గ్రామా నికి చెందిన మాజీ సర్పంచ్ గురుదాస్,పారిగాం గ్రామా నికి చెందిన ఫాక్స్ డైరెక్టర్ కొండయ్య ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ సమక్షంలో పార్టీలో చేరి కాంగ్రెస్ తీర్థం పుచ్చు కున్నారు. వీరికి ఎమ్మెల్సీ స్వాగతించారు. అనంత రం పార్టీ కండవలు కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానిం చారు. పార్టీలో చేరిన వీరు మాట్లాడుతూ! కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై మండల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సిర్పూర్ (టి) నియోజక వర్గంతో పాటు కాన్స్టెన్సీ హెడ్ కోటర్ అయిన సిర్పూర్ (టీ) అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని అన్నారు. ఎమ్మెల్సీ దండే విటల్ నాయకత్వంలో సిర్పూర్ (టి) ను అభివృద్ధి చేయుట కొరకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం దండే విట్టలు మాట్లాడుతూ! మండల అభివృద్ధి కొరకు పార్టీ బలోపేతానికి కలసి కట్టుగా కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైన్యం లాగా పనిచేసి పార్టీ వారిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దహిగం మండలం కొత్మీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిర్పూర్ (టి) మండల ఇన్చార్జి సోహెల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### సిర్పూర్(టి)లో యూరి య కోసం వచ్చి

### పడిగాపులు కాస్తున్న రైతులకు మినరల్ వాటర్ చాయి (టీ)అందించిన

# బీఆర్ ఎస్ మహిళా కన్వీనర్ లలితా





**సిర్పూర్(టి): అక్టోబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని వివిధ గ్రామాల రైతులు యూరియా కోసం వచ్చి ఆకలికి అల్లాడుతూ, నీళ్లకు ఎండుతూ పడిగా పులు కాస్తూ 6 గంటల నుంచి లైన్ లో నిట్టరుగా నిలబడి అలమటిస్తున్న వారి ధినగాధ పరిస్థితిని చూసి చలించి పోయిన భారత రాష్ట్ర సమితి(బి ఆర్ఎస్)పార్టీ సిర్పూర్ (టి)నియోజకవర్గ మహిళా కన్వీనర్ లలిత వారి కష్టా లను గమనించి వారికి మినరల్ వాటర్, చాయ్ (టీ) వారి సొంత ఖర్చుల తో రైతులు ఉన్న దగ్గర తయారు చేసి రైతులం దరికీ అందజేశారు. ఎవరి కొలత వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం అని (బి ఆర్ఎస్) భారత రాష్ట్ర సమితి పార్టీ సిర్పూర్(టి) నియోజకవర్గం మహిళా కన్వీనర్ లలిత ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతను నివారించాలని రైతులు అందరికీ సరైన సమయంలో





సంపూర్ణంగా యూరియాను అందించా లని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతుల అవసరాలకుసరిపడా యు రియా సరఫరా చేయాలని లలితా డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కా రం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు యూరియా కోసం వచ్చే రైతులకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి యూరియా రైతులకు మంచినీటి సౌకర్యమైన కల్పించాలని కోరారు.

# కవిత రాజీనామా ఆమోదానికి బ్రేక్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత ఎన్నికయ్యారు. 2021లో ఆమె నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచారు. నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో నిజామాబాద్ పరిధిలోని స్థానిక సంస్థలలో ఎక్కువ భాగం బీఆర్ఎస్ చేతిలోనే ఉండేవి. అలాగే ఎమ్మెల్యేలు కూడా ఎక్కువ సంఖ్యలో నాడు నిజామాబాద్ జిల్లాలో ఉన్నారు. దీంతో నిజామాబాద్ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత సులువుగా ఎన్నికయ్యారు. పెద్దల సభలోకి అడుగు పెట్టారు. అయితే ఆమె ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. కవిత పదవీకాలం మరో రెండేళ్ల సయం ఉంది. స్పీకర్ ఫార్మాట్ లోనే రాజీనామా ఆమోదించినప్పటికీ కల్వకుంట్ల కవిత రాజీనామా మాత్రం ఆమోదం పొందలేదు. అలాగే పార్టీ పరంగా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి కూడా తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ తనను సస్పెండ్ చేయడంతో తనకు పార్టీ పరంగా వచ్చిన పదవులను కూడా వదులు కున్నారు. అయితే ఇంత వరకూ ఆమె రాజీనామా మాత్రం ఆమోదం పొందలేదు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇప్పటికే కల్వకుంట్ల కవితతో ఫోన్ లో మాట్లాడి ఆవేశంతో నిర్ణయం తీసుకోవద్దని, ఆలోచించి రాజీనామాపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అయితే తాను ఆలోచించి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు కల్వకుంట్ల కవిత చెప్పారని తెలిసింది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజీనామాను మాత్రం శాసనమండలి ఛైర్మన్ ఇప్పటి వరకూ ఆమోదించలేదు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు



సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను సాధించిన తర్వాత మాత్రమే ఆమె రాజీనామా ఆమోదం పొందుతుందన్న కామెంట్స్ బీఆర్ఎస్ నేతలే అంటున్నారు. ఇప్పుడు రాజీనామా ఆమోదించినా స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ బలంగా ఉందని, అందుకే లోకల్ బాడీస్ ఎన్నికల తర్వాత కవిత రాజీనామా ఆమోదించే అవకాశముందని చెబుతున్నారు. మరొకవైపు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సొంత జిల్లా కావడంతో ఈ ఎమ్మెల్సీ స్థానానికి బాగా ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబర్ 3వ తేదీన కల్వకుంట్ల కవిత రాజీనామా చేసినప్పటికీ ఇప్పటి వరకూ ఆమోదించలేదన్నది బీఆర్ఎస్ వర్గాల వాదన. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఇక ఫలితాల తర్వాత మాత్రమే రాజీనామా ఆమోదం పొందే అవకాశముందని అంటున్నారు. కవిత కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

**లండన్ లో సంచలన వ్యాఖ్యలు**

భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత.. జాగృతి అధినాయకురాలు కలవకుండా కవిత ప్రస్తుతం లండన్ లో ఉన్నారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొంటున్నారు. ఇటీవల కాలంలో ఆమె తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారారు. రోజుకో తీరుగా సంచలన వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తున్నారు. లండన్ లో జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కల్వకుంట్ల కవిత.. ఒకసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తాను పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ ఏర్పాటు విషయంలో తనకంటూ కొన్ని లక్ష్యాలు ఉన్నాయని కవిత వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కాబట్టి పార్టీ ఏర్పాటు విషయంలో ఆమె ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే కొంతమంది నేతలతో ఆమె సమాలోచనలు జరిపారు. ఇటీవల కాలంలో కూడా తన నివాసంలో ముఖ్య కార్యకర్తలతో ఆమె వరుసగా సమావేశాలు కూడా నిర్వహించారు. ఆ సమావేశాలలో ఆమె రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తారని ప్రచారం జరిగినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు. భారత రాష్ట్ర సమితిపై కూడా కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 20 సంవత్సరాల పాటు తాను భారత రాష్ట్ర సమితిలో ఉన్నానని.. పార్టీ ఎదుగుదల కోసం తన కృషి చేశానని.. ఇప్పుడు ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కవిత వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీ డిఎన్ఏ తనకు సరిపడదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే ఉద్దేశం లేదని.. రాజకీయ కార్య క్షేత్రాన్ని ప్రజలు కోరుకున్న విధంగా ఏర్పాటు చేస్తానని కవిత పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ పెడతారని మొన్నటి దాకా ప్రచారం జరిగిన నేపథ్యంలో.. కవితే నేరుగా స్పష్టం చేయడంతో.. ఇప్పట్లో ఆమె పార్టీ పెట్టే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ సంచలన వ్యాఖ్యలతో మరోసారి కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారారు.